www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 సంచిక: 203 హైదరాబాద్ శుక్రవారం 14-11-2025 పేజీలు: 04 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## కొండగట్టు ఆలయంలో ఆర్జిత సేవల రుసుము పెంపు నిర్ణయం వాయిదా



హైదరాబాద్,నవంబర్ 13(సిద్దిపేట పవర్): తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ఆర్జిత సేవల రుసుం పెంపు నిర్ణయాన్ని వాయిదా వేస్తున్నట్టు ఈవో శ్రీకాంతరావు ఓ ప్రకటనలో తెలిపారు. స్వామివారి దర్శనానికి నిత్యం దాదాపు 20 వేల మంది భక్తులు వస్తుంటారు. మంగళ, శని, ఆది వారాల్లో ఈ సంఖ్య రెట్టింపుగా ఉంటుంది. ఆర్జిత సేవల టికెట్ ధర పెంచడంతో సాధారణ భక్తులపై భారం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమైంది. ఆలయంలో వసతులు అంతంతమాత్రంగానే ఉండగా సేవా రుసుం పెంచడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆర్జిత సేవల రుసుం పెంపు నిర్ణయాన్ని అధికారులు వాయిదా వేశారు.

# ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక



### ప్రజాకవి కాళోజీ నారాయణ రావు వర్ధంతి

### ఆయనకు నివాళులర్పించిన మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత

### అణచివేతను ఎదిరించిన గొప్ప తత్వం ఆయనదని ప్రశంస

హైదరాబాద్,నవంబర్ 13(సిద్దిపేట పవర్): ప్రజాకవి, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత కాళోజీ నారాయణ రావు వర్ధంతి సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆయనకు ఘన నివాళులర్పించారు. కాళోజీ తెలంగాణ గడ్డ గర్వించదగ్గ కలం యోధుడని, ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ఓ సందేశాన్ని పోస్ట్ చేశారు. "ఒక్క సిరా చుక్క.. లక్ష మెదళ్లకు కదలిక అంటూ అక్షరాలను ఆయుధాలుగా చేసి, పాలకులపైకి ఎక్కుపెట్టిన తెలంగాణ తొలి పొద్దు కాళోజీ" అని కవిత తన పోస్టులో పేర్కొన్నారు. అణచివేత, అన్యాయం ఎక్కడ, ఏ రూపంలో ఉన్నా దానిని ధైర్యంగా ఎదిరించిన తత్వం ఆయనదని ప్రశంసించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ విముక్తి కోసం కాళోజీ చేసిన పోరాటాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. సామాన్య ప్రజల భాష, యాసలోనే వారి సమస్యలపై గళం విప్పి, తెలంగాణ విముక్తి కోసం నిరంతరం తపించిన మహనీయుడు కాళోజీ అని కవిత స్మరించుకున్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడికి నివాళులు అర్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా కాళోజీ అందించిన స్ఫూర్తిని పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు.



## పగలు డాక్టర్.. సాయంత్రం టెర్రరిస్ట్..

### షహీన్ సయీద్ డబుల్ లైఫ్ బట్టబయలు

ఢిల్లీ ఎర్రకోట పేలుడు కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ షహీన్

జైషే మహమ్మద్ మహిళా విభాగానికి హెడ్‌గా నిఘా వర్గాల గుర్తింపు

సాయంత్రం 4 తర్వాతే తన 'అసలు పని' మొదలయ్యేదని వెల్లడి

దేశవ్యాప్తంగా 32 కార్లతో వరుస పేలుళ్లకు భారీ కుట్ర

టెర్రర్ కుట్రకు ఉపయోగించిన కార్లు షహీన్ పేరుతో ఉన్నట్టు నిర్ధారణ

హైదరాబాద్,నవంబర్ 13(సిద్దిపేట పవర్): టెర్రర్ కుట్రకు ఉపయోగించిన కార్లు షహీన్ పేరుతో ఉన్నట్టు నిర్ధారణ ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల కేసు దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ షహీన్ సయీద్ పగలు వైద్యురాలిగా పనిచేస్తూ, సాయంత్రం కాగానే ఉగ్రవాద కార్యకలాపాల్లో మునిగి తేలేదని విచారణలో తేలింది. ప్రతిరోజూ సాయంత్రం 4 గంటలకు ఫరీదాబాద్‌లోని అల్‌ఫలా మెడికల్ సైన్సెస్ కాలేజీలో తన ఉద్యోగం ముగిశాకే, తన 'అసలు పని' మొదలవుతుందని షహీన్ తరచూ చెప్పేదని దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఎన్డీటీవీ కథనం ప్రకారం, షహీన్ ప్రవర్తన చాలా విచిత్రంగా ఉండేదని ఆమె సహోద్యోగి ఒకరు తెలిపారు. ఆమె ఎప్పుడూ తన వెంట ప్రార్థనలకు ఉపయోగించే తస్బీహ్ (జపమాల), హదీస్ పుస్తకాన్ని ఉంచుకునేదని, సంస్థ నిబంధనలను పాటించకుండా ఎవరికీ చెప్పకుండానే తరచూ బయటకు వెళ్లిపోయేదని పేర్కొన్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో సదరు మిగతా 2లో



# చైనాకు ప్రత్యామ్నాయం తెలంగాణనే

### భారత్‌లో పెట్టుబడులకు హైదరాబాద్ అత్యుత్తమ గమ్యస్థానం అన్న సీఎం రేవంత్ రెడ్డి

ఢిల్లీలో జరిగిన యూఎస్-ఇండియా సదస్సులో తెలంగాణ విజన్ ఆవిష్కరణ

చైనా ప్లస్ వన్ మోడల్‌కు తెలంగాణనే ప్రపంచ సమాధానం అని స్పష్టీకరణ

హైదరాబాద్,నవంబర్ 13(సిద్దిపేట పవర్): భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే ప్రపంచ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టి భరోసా ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, భద్రత, భౌగోళికంగా కేంద్ర స్థానంలో ఉన్న హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానమని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిగిన అమెరికాభారత్ వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో (USISPF) పాల్గొన్న సీఎం, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ఆవిష్కరించి, రాష్ట్రంలోని మిగతా 2లో



## కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున

మంత్రిపై పరువు నష్టం కేసును ఉపసంహరించుకున్నట్లు నాగార్జున వెల్లడి

గతంలో నాగార్జున కుటుంబంపై కొండా సురేఖ వ్యాఖ్యలు

క్షమాపణలు చెబుతూ 'ఎక్స్' వేదికగా ట్వీట్

హైదరాబాద్,నవంబర్ 13(సిద్దిపేట పవర్): తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై టాలీవుడ్ ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున క్రిమినల్ కేసును ఉపసంహరించుకున్నారు. మంత్రి తనకు, తన కుటుంబానికి క్షమాపణలు చెప్పినందున, ఆమెపై దాఖలు చేసిన పరువునష్టం దావాను ఉపసంహరించుకుంటున్నట్లు నాగార్జున తెలిపారు.గతంలో నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యలకు చింతిస్తున్నానని మిగతా 2లో



## ఆ టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు నేనే కడతా

సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లిస్తానని వెల్లడి

ఫీజును తన వేతనం నుంచి చెల్లిస్తానన్న కిషన్ రెడ్డి

ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిన కిషన్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్ 13(సిద్దిపేట పవర్): కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు కిషన్ రెడ్డి ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బాటలో ఆయన కూడా విద్యార్థుల ఫీజులు చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన మిగతా 3లో





02

## ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలి

ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం

ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని అధికారులకు ఆదేశం

కొత్త కాలనీలకు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలని సూచన

హైదరాబాద్,నవంబర్ 13(సిద్దిపేట పవర్): నష్టాల్లో ఉన్న డిపోలను లాభాల్లోకి తెచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో మిగతా 2లో

లింబాద్రి గుట్ట, సిద్దుల గుట్ట వద్ద

## పర్యాటక గెస్ట్ హౌజ్

నిజామాబాద్: గత ప్రభుత్వం వేలకోట్లు దండుకుంది

ప్రజల ఆస్తులను ధ్వంసం చేసి డబ్బులు దోచుకెళ్లారు

జిల్లాకు తొందరలోనే నిధులు, ఫ్యాక్టరీలు వస్తాయి

బోధన్‌లో త్వరలో పామాయిల్ ఫ్యాక్టరీ

లింబాద్రి గుట్ట, సిద్దులగుట్ట దగ్గర పర్యాటక గెస్ట్‌హౌస్ కట్టబోతున్నాం. టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్



02

# నెక్స్‌ట్ అధికారం మనదే..



### కేటీఆర్‌తో ప్రభాస్ పెద్దమ్మ కీలక వ్యాఖ్యలు!..

వివాహ వేడుకలో తారసపడ్డ కేటీఆర్, శ్యామలదేవి

"నెక్స్ట్ అధికారం మనదే" అన్న శ్యామలదేవి

ధన్యవాదాలు తెలిపిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,నవంబర్ 13(సిద్దిపేట పవర్): "నెక్స్ట్ అధికారం మనదే" అని ప్రముఖ నటుడు ప్రభాస్ పెద్దమ్మ శ్యామలదేవి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. వీరిద్దరు ఒక వివాహ వేడుకలో కలుసుకున్నారు. ఆ సమయంలో శ్యామలదేవి ఈ వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ నగరంలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరైన శ్యామలదేవి బయటకు వస్తుండగా, కేటీఆర్ మిగతా 2లో

## లింబాద్రి గుట్ట, సిద్దుల గుట్ట వద్ద
# పర్యాటక గెస్ట్ హౌజ్

- లింబాద్రి గుట్ట, సిద్దుల గుట్ట వద్ద పర్యాటక గెస్ట్ హౌజ్
- నిజామాబాద్: గత ప్రభుత్వం వేలకోట్లు దండుకుంది
- ప్రజల ఆస్తులను ధ్వంసం చేసి డబ్బులు దోచుకెళ్లారు
- జిల్లాకు తొందరలోనే నిధులు, ఫ్యాక్టరీలు వస్తాయి
- బోధన్‌లో త్వరలో పామాయిల్ ఫ్యాక్టరీ
- లింబాద్రి గుట్ట, సిద్దులగుట్ట దగ్గర పర్యాటక గెస్ట్‌హౌస్ కట్టబోతున్నాం. టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్



**హైదరాబాద్,నవంబర్ 13(సిద్దిపేట పవర్):**

తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సాధనలో సోనియా గాంధీ చేసిన పాత్రను గుర్తు చేసుకుంటూ, "సోనియా మహా దేవత లేకపోతే ఈరోజు తెలంగాణ వచ్చేది కాదు" అని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

"గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు దండుకుంది. ప్రజల ఆస్తులను ధ్వంసం చేసి, నేతలు డబ్బులు దోచుకెళ్లారు. అయితే, మేము చేసిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నాం. సుదర్శన్ రెడ్డి ప్రభుత్వం సలహాదారు కాదు, ఆయన జిల్లా నుంచి వచ్చిన మంత్రి. నిజామాబాద్ జిల్లాకు మెడికల్ కాలేజీ తెప్పించిన ఘనత ఆయనదే" అని అన్నారు. "త్వరలో లింబాద్రి గుట్ట, సిద్దుల గుట్ట వద్ద పర్యాటక గెస్ట్ హౌజ్ నిర్మించనున్నాం. బోధన్‌లో త్వరలో పామాయిల్ ఫ్యాక్టరీ కూడా స్థాపించబడనుంది. పనీ చేసే వారికి గుర్తింపు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం" అని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ వైఖరిని విమర్శిస్తూ, "42% బీసీ రిజర్వేషన్ బిల్లు గురించి బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్, అర్వింద్ నోరు మెదపడం లేదు. దేవుడు పేరు మీద ఓట్లు అడిగే నేతలకు ప్రజలు భవిష్యత్‌లో తగిన బుద్ధి చెబుతారు" అని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు.

# నెక్స్‌ట్ అధికారం మనదే..

మొదటిపేజీ తరువాయి

అక్కడికి చేరుకోవడంతో ఇరువురూ ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారు కొద్దిసేపు మాట్లాడుకున్నారు. శ్యామలదేవి "నెక్స్ట్ అధికారం మనదే" అని అనగా, కేటీఆర్ నమస్కరిస్తూ ధన్యవాదాలు తెలిపారు. గట్టిగా వినబడనప్పటికీ, వీడియోలో మూడో సెకనులో ఆమె ఈ వ్యాఖ్యలు స్పష్టంగా వినబడుతున్నాయి. కేటీఆర్ ఆమెను... లోనికి వస్తున్నారా (వివాహ వేడుకకు) లేక వెళుతున్నారా? అని అడగగా, తాను వెళ్లి వచ్చానని శ్యామలదేవి సమాధానమిచ్చారు. అనంతరం, అమ్మానాన్నతో సహా అందరినీ అడిగినట్లు చెప్పండని కేటీఆర్‌తో ఆమె అన్నారు. తర్వాత ఇరువురు కలిసి మీడియా ఫోటోగ్రాఫర్లకు పోజులిచ్చారు.



# చైనాకు ప్రత్యామ్నాయం తెలంగాణనే

మొదటిపేజీ తరువాయి

అవకాశాలను వివరించారు.

దేశంలోనే అత్యధిక యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో తెలంగాణ దూసుకుపోతోందని రేవంత్ రెడ్డి తెలిపారు. గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో సహా ఏ పార్టీ అధికారంలో ఉన్నా, పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు సంపూర్ణ మద్దతు ఇచ్చిందని, ఈ విషయంలో రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఉందని ఆయన గుర్తుచేశారు. అందుకే భారత్‌లో పెట్టుబడులకు హైదరాబాద్‌ను ముఖద్వారంగా చూడాలని ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు.

మహిళా సాధికారత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, అత్యున్నత జీవన ప్రమాణాలతో హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడమే తన ప్రథమ ప్రాధాన్యత అని సీఎం వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న పలు కీలక ప్రాజెక్టుల గురించి ఆయన ప్రస్తావించారు. 30 వేల ఎకరాల్లో నిర్మించతలపెట్టిన 'భారత్ ఫ్యూచర్ సిటీ' దేశంలోనే ఒక నూతన నగరంగా నిలుస్తుందన్నారు. మూసీ నది పునరుజ్జీవనం పూర్తయితే లండన్, దుబాయ్, టోక్యో నగరాల తరహాలో హైదరాబాద్‌లో నైట్ ఎకానమీ కొత్త రూపు సంతరించుకుంటుందని తెలిపారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులతో పాటు 'చైనా ప్లస్ వన్' మోడల్‌కు ప్రపంచవ్యాప్త సమాధానం తెలంగాణనే అవుతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొన్ని ఆసక్తికరమైన ప్రతిపాదనలు చేశారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి ప్రఖ్యాత ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే, గ్లోబల్ సౌత్ దేశాల విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని అన్నారు. అదేవిధంగా, హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే సంప్రదాయాన్ని మార్చి, గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి గ్లోబల్ కంపెనీల పేర్లను పెడతామని ఆయన చేసిన ప్రకటన



సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగానికి, ఆయన ఆవిష్కరించిన విజన్‌కు అంతర్జాతీయ వ్యాపార వర్గాల నుంచి విశేష స్పందన లభించింది. టెక్ దిగ్గజం, సిస్కో మాజీ సీఈఓ జాన్ చాంబర్స్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ చాలా సాహసోపేతంగా, స్పష్టంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు ఎంతో ప్రేరణ కలిగించాయి" అని ప్రశంసించారు. సీఎం ఆహ్వానం మేరకు డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే 'తెలంగాణ రైజింగ్' గ్లోబల్ సమ్మిట్‌కు అత్యధిక సభ్యులతో హాజరవుతామని, తెలంగాణ విజన్‌ను దగ్గరగా చూసేందుకు ఆసక్తిగా ఉన్నామని USISPF అధ్యక్షుడు డా. ముఖేష్ ఆఘి తెలిపారు.

# పగలు డాక్టర్.. సాయంత్రం టెర్రరిస్ట్..

మొదటిపేజీ తరువాయి

విద్యాసంస్థ, షహీన్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించింది.

పాకిస్థాన్‌కు చెందిన జైషే మహమ్మద్ (JeM) ఉగ్రవాద సంస్థ మహిళా విభాగానికి షహీన్ హెడ్‌గా పనిచేస్తున్నట్టు నిఘా వర్గాలు గుర్తించాయి. లక్నో నివాసి అయిన షహీన్‌ను సోమవారం అరెస్ట్ చేసిన కొన్ని గంటల్లోనే, ఉమర్ మహమ్మద్ అనే మరో ఉగ్రవాది ఎర్రకోట వద్ద పేలుడు పదార్థాలతో నింపిన హ్యుందాయ్ ఐ20 కారుతో ఆత్మాహుతికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. గతంలో షహీన్ కాన్పూర్ మెడికల్ కాలేజీ, కన్నౌజ్ మెడికల్ కాలేజీలలో ఫార్మాకాలజీ విభాగాధిపతిగా కూడా పనిచేసింది. ఈ కేసులో షహీన్‌కు ముందే డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ ఆదిల్ అహ్మద్‌లను అరెస్ట్ చేయడం 'వైట్ కాలర్ టెర్రరిజం' కోణాన్ని తెరపైకి తెచ్చింది. ఉగ్రకుట్రకు ఉపయోగించిన రెండు కార్లను షహీన్ పేరు మీదే గుర్తించారు. అసాల్ట్ రైఫిల్, బుల్లెట్లు లభించిన మారుతీ స్విఫ్ట్ డిజైర్ కారును షకీల్ వాడగా, బాంబు డెలివరీ కోసం సిద్ధం చేసిన



మారుతీ బ్రెజాను షహీన్ స్వయంగా నడిపేదని అధికారులు తెలిపారు. దేశ రాజధాని సహా పలు ప్రాంతాల్లో వరుస పేలుళ్లకు ఈ ముఠా భారీ ప్రణాళిక రచించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఏకంగా 32 కార్లను సిద్ధం చేసినట్లు సమాచారం. బుధవారం మరో ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పేలుడు పదార్థాల రవాణాకు దీన్ని వాడినట్లు ఫోరెన్సిక్ పరీక్షల్లో తేలింది. ఈ కుట్ర వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు సంస్థలు విచారణను ముమ్మరం చేశాయి.

## ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు
# మార్గాలు అన్వేషించాలి

మొదటిపేజీ తరువాయి



నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొత్త కాలనీలకు రూట్‌లు పెంచే విషయమై అధ్యయనం చేయాలని సూచించారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని అన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆరాంఘర్ బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని అన్నారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

# ఆ టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు నేనే కడతా

మొదటిపేజీ తరువాయి



విడుదల చేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరి పరీక్ష ఫీజులను తన వ్యక్తిగత వేతనం నుంచి చెల్లిస్తానని ఆయన స్పష్టం చేశారు. పేద విద్యార్థుల విద్యకు ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతో, అంత్యోదయ స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయమై ఆయన హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు ఒక లేఖ రాశారు. నియోజకవర్గంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులెందరు ఉన్నారో, ఎంత మొత్తం అవసరమో తెలియజేయాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. వారం రోజుల క్రితం కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ కూడా తన నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజును తానే చెల్లిస్తానని ప్రకటించిన విషయం విదితమే. ఈ మేరకు ఆయన సంబంధిత జిల్లాల కలెక్టర్లకు లేఖలు రాశారు.

## కొండా సురేఖపై కేసు
# ఉపసంహరించుకున్న నాగార్జున

మొదటిపేజీ తరువాయి

మంత్రి కొండా సురేఖ నిన్న సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. నాగార్జునను, ఆయన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని కానీ, వారి పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించాలని కానీ తన ఉద్దేశం కాదని ఆమె పేర్కొన్నారు. నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు జరిగి ఉంటే అందుకు చింతిస్తున్నానని, తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని ఆమె తెలిపారు.



## దమ్మాయిగూడలో
# అనుమానాస్పదంగా మహిళ మృతి

**దమ్మాయిగూడ నవంబర్ 13(సిద్దిపేట పవర్):**

కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకున్న ఘటన కలకలం రేపింది. దమ్మాయిగూడ మున్సిపాలిటీ రామలింగేశ్వర కాలనీకి చెందిన తలారి స్వప్న (45) అనుమానాస్పదంగా మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం — స్వప్న భర్త శ్రీను, కుమారుడితో కలిసి అద్దె ఇంట్లో నివసిస్తూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. గురువారం స్వప్న మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు



# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన కూరగాయల ధరలు?

**వరంగల్ జిల్లా నవంబర్ 13(సిద్దిపేట పవర్):**

తెలుగు రాష్ట్రాల్లో కూర గాయల ధరలు ప్రస్తుతం ఆకాశాన్ని చూస్తున్నాయి.. కూరగాయల ధరలు పెరగడంతో మధ్యతరగతి పై ప్రభావం పడుతుంది, పలు రకాల కూరగాయలు కిలో రూ"100కు చేరాయి, ఓవైపు మొంథా తుఫాన్ మరోవైపు కార్తీకమాసం నేపథ్యంలో కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.. దీంతో వినియోగదారులను తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా సీజన్ మారినప్పుడు కొంతమేర ధరల్లో మార్పులు ఉంటాయి కానీ, ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖ, గుంటూరు, వరంగల్, వంటి నగరాల్లోనే కాకుండా గ్రామీణ మార్కెట్ల లో కూడా కూరగాయల ధరలు మండుతున్నాయి. చాలా రకాల కూరగాయలు పావుకేజీకి రూ.30-35 కంటే తక్కువకు దొరకడం లేదు, అంటే కిలోకు రూ.100-120 వరకు పలుకుతున్నాయి. ముఖ్యంగా చిక్కుడు పూల గోబి, క్యారెట్, టమాటో దోసకాయ, బీరకాయ, మిరపకాయ, వంకాయ వంటి సాధారణ కూరగాయలు కూడా మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షలా మారాయి. ఇటీవల మొంథా తుఫాను కారణంగా పలు జిల్లాల్లో కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వరద నీరు నిలిచిపోవడం తో పంటలు కుళ్లిపోవడం, రవాణా అంతరాయం ఏర్పడడ వంటి



కారణాల వల్లనే ఈ ధరలు పెరిగి పోయాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## సురభి మెడికల్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

- **రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సేవలను అందిపుచ్చుకోవాలి**
- **మెగా హెల్త్ క్యాంపు ను ప్రారంభించిన సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ గారు**

**సిద్ధిపేట;**

రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా సిద్ధిపేట అర్బన్ మండలం లోని సురభి మెడికల్ కాలేజీలో మెరుగైన వైద్య సేవలను అందిపుచ్చుకోవాలి అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ గారు అన్నారు. సిద్ధిపేట అర్బన్ మండలం లోని మిట్టపల్లి గ్రామంలో ఉన్న సురభి మెడికల్ కాలేజీలో కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ కౌన్సిలర్ రియాజుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా అత్తు ఇమామ్ గారు మాట్లాడుతూ కార్పొరేట్ తరహాలో సురభి కళాశాలలో ఉచిత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి అని అన్నారు. సురభి మెడికల్ కళాశాల యాజమాన్యం ముందుకు వచ్చి వైద్య సేవలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో Dr. అబ్బాస్ ( న్యూరో సర్జన్), Dr.జలపతి నాయక్ (RMO)Dr. బ్రహ్మం (physiotherapy principle) సురభి faculty , PRO వేణుగోపాల్, సచిన్ మరియు 60 మంది సీనియర్ డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్ మరియు మార్కెటింగ్ బృందం మరియు సపోర్టింగ్ స్టాఫ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గయాజుద్దీన్ హర్షద్ షాబుద్దీన్ నజ్జు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు

## యోగా కి భవిష్యత్తులో మంచి ఆదరణ ఉండబోతుంది

- **ఆకునూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరస్వామి**

**చేర్యాల, నవంబర్ 13 (సిద్దిపేట పవర్)**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం రోజున ఉమ్మడి మెదక్ జిల్లా యోగాసన అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు సంబంధించి సెలక్షన్స్, జడ్పిహెచ్ఎస్ నారాయణరావుపేట, సిద్దిపేట జిల్లాలో నిర్వహించడం జరిగింది. ఈ కాంపిటీషన్లో జడ్పిహెచ్ఎస్ ఆకునూరు పాఠశాల బాలికలు పాల్గొని, ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలను సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారు. వారిలో ఆర్టిస్ట్ యోగ పేరు అండర్ 17 బాలికల విభాగంలో పి .అవంతిక ఎన్. సాత్విక, రిథమిక యోగ పేరు అండర్ 17 బాలికల విభాగంలో పి .అవంతిక ,ఎన్ .సాత్విక, ట్రెడిషనల్ యోగ పేరు అండర్ 14 బాలికల విభాగంలో పి. వైష్ణవి బంగారు పథకాలను సాధించారు. పై విద్యార్థులు ఈనెల నవంబర్ 15, 16 ,17 తేదీలలో కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను మరియు పిఈటి శ్రీమతి ఎం. కవిత ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ .ఎస్. వీరస్వామి గారు, ఏఏపిసి చైర్మన్ శ్రీమతి సైదా బేగం గారు మరియు ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.




## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు..

**సికింద్రాబాద్, నవంబర్ 13 (సిద్దిపేట పవర్):**

ఢిల్లీలోని ఎర్రకోటలో ఇటీవల జరిగిన పేలుడు సంఘటన దృష్ట్యాముందస్తు భద్రతా చర్యలలో భాగంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ లో గురువారం ఆర్పీఎఫ్,జీఆర్పీ బీడీడీఎస్ పోలీసులు ముమ్మర తనిఖీ లు నిర్వహించారు.ప్రయాణీకుల లగేజీలు ,ఇతరత్రా వస్తువులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీలలో బ్లేజ్ అనే స్నిప్ప ర్ డాగ్ స్క్వాడ్ తో రైల్వేస్టేషన్లోని పార్కింగ్ ప్రాంతాలు,వెయిటింగ్ హాల్స్, సర్కులేటింగ్ ప్రాంతాలు, రైళ్లు, పార్శిల్ కార్యాలయంతో పాటు ప్లాట్ ఫామ్ వంటి కీలక ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. యాంటి-సాబాటేజ్ డ్రిల్స్ నిర్వహించారు. కాగా ఈ తనిఖీలలో ఎలాంటి అనుమానిత వ్యక్తులు, వాహనాలు, లగేజీలు ఏవి లభించలేదని పోలీసులు తెలిపారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగానే ఈ తనిఖీలు చేపడుతున్నామని పోలీసులు వెల్లడించారు. ఈ భద్రతా తనిఖీ లలో ఆర్పీఎస్ ఇన్స్పెక్టర్ బీఎస్ సారస్వత్,ఎస్ఐ వెంకట్ రెడ్డి, జీఆర్పీ ఇన్స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్, ఎస్ఐ రమేష్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.







# నేడు థియేటర్లలోకి గోపి గాళ్ల గోవా ట్రిప్

- **ప్రధాన పాత్రలో సిద్దిపేట కుర్రోడు**
- **ఆదరించాలని కోరిన డైరెక్టర్ శశి**


**సిద్దిపేట,నవంబర్ 13:-**


తెలంగాణ యాస లో,యవ్వనంలో కుర్రోళ్ళు కోరుకునే ఎంజాయ్, గోవా లో ఎదుర్కొన్న పరిస్థితులు, పర్యావసనాలను యువత మెచ్చేలా గోపి గాళ్ల గోవా ట్రిప్ సినిమాను రూపొందించామని దర్శకులు శశి కోరారు. సిద్దిపేట(ఇమాంబాద్)కు చెందిన కుర్రోడు శివరాత్రి రాజు ప్రధాన పాత్రలో రూపొందిన సినిమా శుక్రవారం నాడు విడుదల అవుతున్న సందర్భంగా దర్శకులు శశి,ప్రధాన పాత్రధారి రాజులు సినిమా విశేషాలు వెల్లడించారు. అవంతి సినిమా బ్యానర్, సాయి కుమార్ నిర్మాణ సారథ్యంలో కోటి రూపాయల బడ్జెట్ తో, ఎనిమిది ప్రదాన పాత్రదారులతో నిర్మించిన చిత్రం 70 థియేటర్లలో రిలీజ్ కాబోతుందని, శనివారం నుండి సిద్దిపేటలోని శ్రీ శ్రీనివాస్ థియేటర్ లో సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుందన్నారు.ఎంతో కష్టపడి 20 రోజుల్లో షూటింగ్ ముగించుకుని ఎక్కడా చిన్న సినిమా అనే అభిప్రాయం కల్గకుండా, సహజత్వం ఉట్టిపడేలా సినిమాను తీసామని ఆదరించి ఆశీర్వదించాలని దర్శకులు కోరారు. ప్రధాన పాత్రధారి రాజు మాట్లాడుతూ పట్టణంలోని 15 వ వార్డు ఇమాంబాద్ కు చెందిన, రోజు వృత్తి పనుచేసుకుంటూ జీవించే కుటుంబంలో పుట్టిన తాను 8 ఏండ్ల క్రితం హైదరాబాద్ వెళ్లి సినిమానే ప్రపంచంగా బతుకుతున్నానని, అవకాశం వస్తే తానేంటో ప్రూవ్ చేసుకోవడానికి దర్శకులు శశి గోపి గాళ్ల గోవా ట్రిప్ లో అవకాశం ఇచ్చారని, ప్రాణం పెట్టి పని చేశానని ఆదరించాలని కోరారు.

**జర్నలిస్టుల మద్దతు....**

తెలంగాణ మాండలికాన్ని ఉపయోగించి, సహజత్వం ఉట్టిపడేలా తీసిన సినిమాలో సిద్దిపేట కుర్రోడు రాజు ఉండటంతో సినిమా హిట్ కావాలని ఆకాంక్షిస్తూ రాజును అభినందించారు.

ఇద్దరు ఫ్రెండ్స్ గోవా ట్రిప్ మధ్యలో ఏమైంది? తెల్ల అమ్మాయి కోసం వాళ్లు పడ్డ కష్టాలు ఫలించాయా? చివరికి ఎలాంటి అనుభవాలను ఫేస్ చేశారనే కాన్సెప్ట్






తో వచ్చిన మూవీ గోపి గాళ్ల గోవా ట్రిప్. క్రేజీ కాన్సెప్ట్ తో గోపి గాళ్ల గోవా ట్రిప్ మూవీ సినిమా చాలా మారిపోతుంది. సినిమా ఇలానే తీయాలనే దశ నుంచి ఎలా అయినా తీయొచ్చనే స్థితికి చేరుకుంది. కమర్షియల్ మూవీతోపాటు నేటివిటీని ఆవిష్కరించే మూవీస్ అడపాదడపా వస్తూనే ఉన్నాయి. వీటితోపాటు సమాంతర సినిమా మనుగడ సాధిస్తూనే ఉంది. అయితే ఇటీవల అలాంటి సినిమాల జోరు పెరిగింది. అందులో భాగంగా ఇప్పుడు గోపి గాళ్ల గోవా ట్రిప్ అనే సినిమా రాబోతుంది. ఆ మధ్య ఈ చిత్ర నేడు విడుదల కానుంది చాలా క్రేజీగా ఉంది. తెల్ల పిల్ల కోసం అని గోవా వెళ్లిన ఇద్దరు కుర్రాళ్లు అక్కడ ఫేస్ చేసిన పరిస్థితుల నేపథ్యంలో ఆద్యంత కామెడీగా ఈ సినిమాని రూపొందించినట్టు ఈ మూవీ చూస్తే అర్థమవుతుంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్ ఎంపీ

**నంగునూరు, నవంబర్ 13 (సిద్దిపేట పవర్)**

నంగునూరు మండలం కొండంరాజుపల్లి గ్రామ వాస్తవ్యులు సిద్దిపేట పట్టణంలోని అడ్వకేట్ తుంగ కనకయ్య కుమారుడు వివాహం సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు తుంగ కనకయ్య గారింటికి చేరుకుని వధూవరులకు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం టి స్నాక్స్ తీసుకుంటూ పలువురు అడ్వకేట్లను కలిశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో యెమెన్‌పౌరుడి దేశనిర్బంధం

- **అనంతరం యెమెన్ దేశానికి తరలింపు..**

**సికింద్రాబాద్, నవంబర్ 13 ( సిద్దిపేట పవర్ ) :**

దేశ భద్రతకు విఘాతం కలిగించే కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశం ఉందని గుర్తించి, హైదరాబాద్‌సౌత్ ఈస్ట్ జోన్‌టాస్క్ ఫోర్స్‌పోలీసులు యెమెన్‌దేశానికి చెందిన వ్యక్తిని అరెస్ట్‌చేసి దేశనిర్బంధం చేసి, అనంతరం స్వదేశం యెమెన్ కు తరలించారు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....యెమెన్ దేశానికి చెందిన అహ్మద్‌సలీం అబ్దుల్లా @ అహ్మద్‌సలీం ఫడాక్(38) అనే వ్యక్తి 2017లో విద్యార్థి వీసాతో భారత్‌వచ్చాడు. నిజాం కాలేజీలో బీబీఏ పూర్తి చేసిన అనంతరం రాజస్థాన్‌లోని భగవంత్‌యూనివర్సిటీలో ఎంబీఏ చదివాడు. 2024 ఆగస్టు 31న వీసా గడువు ముగిసినా దేశం విడిచి వెళ్లక, అక్రమంగా హైదరాబాద్‌లోని టోలిచౌకి ప్రాంతంలో నివసిస్తూ, డ్రగ్ప్యాడ్లర్లతో సన్నిహితంగా మెలిగుతున్నట్టు సమాచారం రావడంతో పోలీసులు చర్యలు చేపట్టారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారణ జరిపినప్పుడు చెల్లుబాటు అయ్యే పత్రాలు చూపలేకపోయాడు. ఫ్రో సహకారంతో అతని గుర్తింపు నిర్ధారించగా, అవసరమైన ప్రక్రియలు పూర్తి చేసి యెమెన్‌కు పంపించారు. ఈ ఆపరేషన్‌ను టాస్క్ ఫోర్స్ఇన్‌స్పెక్టర్‌ఎస్. సైదా బాబు పర్యవేక్షణలో, ఎస్ఐలు కె. రామారావు, ఎం. మధు బృందం ఫ్రో హైదరాబాదు సహకారంతో నిర్వహించారు.



## వారాసిగూడ లో వ్యక్తి అదృశ్యం

**సికింద్రాబాద్, నవంబర్ 13 ( సిద్దిపేట పవర్ ):**

సికింద్రాబాద్ వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..వీదెం రాఘవేందర్ (38) అనే యువకుడు వారాసిగూడ పీఎస్ పరిధిలోని సంజీవపురం ప్రాంతంలో తండ్రి జగన్నాథం(84) తో కలసి నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో ఈనెల 4న సాయంత్రం ఇంటినుంచి బయటకు వెళ్ళిన రాఘవేందర్ తిరిగి ఇంటికి రాలేదని తండ్రి బోడుప్పల్ లోని కూతురు పద్మావతి కి చెప్పాడు. ఆమె వచ్చి తెలిసిన అన్ని ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఎక్కడా సోదరుడి ఆచూకీ లభించలేదు. ఇంట్లో యాక్టివా బైక్, ఆధార్ కార్డు,దుస్తులు కనిపించలేదు. అనంతరం ఆమె వారాసిగూడ పీఎస్ ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## మాలల రణభేరి మహాసభ విజయవంతం చేయాలి..

- **మాల మహానాడు దుబ్బాక నియోజకవర్గం కన్వీనర్ నీరటి నర్సింలు (గంభీర్ పూర్)**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ప్రతినిధి,నవంబర్13:**

ఈ నెల 23 వ తేదిన హైదరాబాద్ లోని నిర్వహించే మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాకనాటి రాజు,మండల అధ్యక్షుడు సునీల్ కుమార్ పిలుపు నిచ్చారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య మాల, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు మాలల పిలుపు మేరకు గురువారం దుబ్బాకలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద " మాలల రణభేరి మహాసభ " కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాకనాటి రాజు, మండల అధ్యక్షుడు సునీల్ కుమార్ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి, రోస్టర్ పాయింట్లు కేటాయింపును సమీక్షించి జీవో 99ను సవరించి మాలలతో 25కులాలకు న్యాయం చేయాలని అన్నారు. మాలల కార్పొరేషన్ కు వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం గౌరవ అధ్యక్షుడు కాల్వ లింగం, ఆస్కా రాజు, పల్నాటి రాజు, దుబ్బాక నియోజకవర్గం కన్వీనర్ నీరటి నర్సింలు, అస ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## బాలల దినోత్సవం సందర్భంగా సెయింట్ విన్సెంట్ పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు

- **ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ జానెట్**

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి :**

నవంబర్ 14 న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జగదేవపూర్ మండలం అలిరాజాపేట సెయింట్ విన్సెంట్ పాఠశాలలో ప్రతి సంవత్సరం రెండు రోజుల పాటు విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు సిస్టర్ జానెట్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో విద్యతో పాటు పిల్లల మానసిక వికాసానికి శరీర దారుడ్యానికి ఆటలు ఎంతగానో దోహదపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఆటల వల్ల మానసిక ఉల్లాసం చింతన ప్రేరణ పరిపాక్వత జ్ఞాపక శక్తి పెరిగి పిల్లలలో ఆరోగ్యమైన విద్యార్థులు తయారీ అవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిస్టర్ అలీన, సిస్టర్ రేణు ,సిస్టర్ రోస్ పీఈటీలు ఎం.వి శ్రీకాంత్ , రమేష్, కరుణాకర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .





## అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- **రాజగోపాల్పేట ఎస్ఐ వివేక్,**

**సిద్ధిపేట పవర్ నంగునూరు నవంబర్ 14 :**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాలపై సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు రాజగోపాల్ పేట ఎస్ఐ వివేక్ మాట్లాడుతూ షీ టీమ్ యొక్క ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల వివరించారు సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల పై మాట్లాడారు సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన సైబర్ నేరాల గురించి సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, తదితర అంశాల గురించి చట్టాల గురించి విద్యార్థినిలకు సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100,, సిద్దిపేట షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 , స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ పద్మ, ఉపాధ్యాయులు , సిద్దిపేట షీటీమ్ సిబ్బంది ఏఎస్ఐ కిషన్, కానిస్టేబుల్ ప్రవీణ్, మహిళా కానిస్టేబుల్ రజిని మమత పాల్గొన్నారు.





# తెలంగాణ యునైటెడ్ మెడికల్ & హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్

- **18న జరిగే రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న కార్మికులు**
- **కార్మికులకు కనీస వేతనం నెలకు 26000 రూ"లు అమలు చేయాలి.**

సిద్ధిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా CITU జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ యునైటెడ్ మెడికల్& హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలు 2025 నవంబర్ 18న సంగారెడ్డిలో నిర్వహిస్తున్నారని తెలిపారుప్రభుత్వ హాస్పిటల్స్ మరియు కాలేజీలలో పనిచేస్తున్న పేషెంట్ కేర్,శానిటేషన్ ,స్వీపర్, సెక్యూరిటీ తదితరుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా వైద్యారోగ్య శాఖలోని మెడికల్ ఎడ్యుకేషన్ మరియు తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్స్,కాలేజీలు తదితర వాటిలో వేలాదిమంది అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పేషంట్ కేర్ శానిటేషన్ స్వీపర్స్ సెక్యూరిటీ తదితర విభాగాలలో పని చేస్తున్నారనీ తెలిపారు.గత అనేక సంవత్సరాలుగా వీరీ సమస్యలు పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే 2021వ సంవత్సరంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం రూ,15600 రూపాయలు వీరికి ఇవ్వాలీ.కానీ రూ,11000 రూపాయలు మాత్రమే చెల్లిస్తూన్నారని విమర్శించారు. పిఎఫ్, ఈఎస్ఐ వాటాలు ప్రభుత్వమే జమ చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టర్లు పూర్తి వేతనం చెల్లించాలని ప్రభుత్వం కనీస వేతనం నెలకు 26000 రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనిఫామ్,షూ బెల్ట్ తదితర వాటిని ప్రభుత్వమే సప్లై చేయాలన్నారు.చట్టం ప్రకారంగా లేబర్ డిపార్ట్మెం ట్ ఉత్తర్వుల ప్రకారం సెలవులు అమలు చేయాలనీ,నేషనల్ ఫెస్టివల్ హాలిడేస్ తో పాటు సంవత్సరానికి 12 క్యాజువల్ సెలవులు ఇవ్వాలనీ,చట్టం ప్రకారం అందరికీ ప్రావిడెంట్ ఫండ్ మరియు ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక వంద పడకల హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు లావణ్య కార్యదర్శి మ్యాదరి ఇందిర ,కార్మికులు మహేశ్వరి, మల్లవ్వ ,కమల , బాల్ లక్ష్మి, జయలక్ష్మి ,భాగ్య, సత్యనారాయణ ,మహిపాల్, పరశురాములు ,అనిల్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు



## స్వర్ణనిధి డిపాజిట్ పథకంపై అవగాహన సదస్సు

- **జిల్లా సహకార బ్యాంకు మేనేజర్ నాగభూషణం**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి:**

జగదేవ్‌పూర్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు సిబ్బందికి బ్యాంకింగ్, ఆర్థిక అక్షరాస్యత ఫైనాన్సియల్ లీటరసీ సైబర్ సెక్యూరిటీ మోసాలపై జగదేవ్‌పూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సాధారణ బ్యాంకింగ్ కార్యకలాపాలు, బ్యాంక్ సేవలు ఎలా పని చేస్తాయనే అనే విషయాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా, ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.

**ముఖ్య అంశాలు:**

స్వర్ణనిధి డిపాజిట్ పథకం: బ్యాంక్ అందిస్తున్న స్వర్ణనిధి డిపాజిట్ పథకం ప్రయోజనాలను, దానిలో పొదుపు చేయడం వల్ల కలిగే లాభాలను వివరించారు.

బ్యాంకు ఉత్పత్తులు : బ్యాంక్ యొక్క ఇతర ముఖ్యమైన ఉత్పత్తులు సేవలను విద్యార్థులకు సిబ్బందికి పరిచయం చేశారు.

ప్రాముఖ్యత: బ్యాంక్ పనితీరు, ఖాతాలు క్రమశిక్షణతో కూడిన పొదుపు యొక్క ప్రాముఖ్యతను బ్రాంచ్ మేనేజర్ వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ షేక్ సమద్ కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ ఇతర అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









## మాలల రణభేరి మహాసభ విజయవంతం చేయాలి..

- **జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు**

**సిద్దిపేట పవర్, దుబ్బాక, నవంబర్13:**


ఈ నెల 23 వ తేదిన హైదరాబాద్ లోని నిర్వహించే మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాకనాటి రాజు పిలుపు నిచ్చారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్యమాల, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లుమాలల పిలుపు మేరకు గురువారం దుబ్బాక లో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద " మాలల రణభేరి మహాసభ " కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాకనాటి రాజు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ ను ప్రభుత్వం వెంటనే ఉపసం హరించుకోవాలి, రోస్టర్ పాయింట్లు కేటాయింపును సమీక్షించి జీవో 99ను సవరించి మాలలతో 25కులాలకు న్యాయం చేయాలని అన్నారు. మాలల కార్పొరేషన్ కు వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.

## తీగుల్ లో ఆకస్మికంగా బెల్ట్ షాపులపై దాడులు

- **గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి**
- **నాలుగు కేసులు నమోదు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామంలో గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బెల్ట్ షాపులపై ఆకస్మిక దాడులు చేసిన జగదేవపూర్ పోలీసులు మొత్తం 25 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని జగదేవపూర్ పోలీస్లు నాలుగు కేసులు నమోదు చేసిన పోలీసులు.




## విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి

**సిద్దిపేట పవర్ చేర్యాల13**

చేర్యాల మండలం నాగపూరి గ్రామంలో పట్నం నరసవ్వ అనే రైతుకు చెందిన పాడి ఆవు సుమారు లక్ష రూపాయలు విలువగలది విద్యుత్ షాక్ తో మరణించింది నిరుపేద కుటుంబానికి చెందిన వారి యొక్క ఆవు మరణించడంతో కుటుంబం ఆర్థికంగా నష్టపోయినందున ప్రభుత్వం తరపున సహాయం కోరుతూ వారిని ఆదుకోవాలని కోరుతున్నారు

